నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాకేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. పర్వత్‌నగర్ ఫీడర్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పర్వత్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి, జనప్రియనగర్, పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. 11 కేవీ హ్యుందాయ్ ఓహెచ్ ఫీడర్ పరిధిలోని ఖైతలాపూర్ ఫ్లైఓవర్ ఎస్‌బీఐ బ్యాంక్ కాలనీ, ఆర్‌ఆర్‌ఆర్ బార్ అండ్ రెస్టారెంట్, చందానాయక్ తండా ప్రాంతాల్లో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు విద్యుత్ ఉండదన్నారు.


సీఎం సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ నాగార్జున ఎన్‌క్లేవ్‌కు చెందిన భాగ్యమ్మ వైద్య చికిత్స కోసం మంజూరైన రూ.2.50లక్షల సీఎం సహాయనిధి పత్రాలను ఎమ్మెల్యే గాంధీ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరమని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

రోడ్డు ఆక్రమణల తొలగింపు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ తహసీల్దార్ కార్యాలయం రోడ్డులోని ఆక్రమణలను బుధవారం ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో జానయ్య మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం కోసం ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. ప్రజలు, వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.


ప్రాథమిక ఆరోగ్యం ఉపకేంద్రంలో ప్రేమకుమార్

ఆరోగ్య కేంద్రంలో వసతులు కల్పించాలి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను జనసేన పార్టీ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ బుధవారం నాయకులతో కలిసి సందర్శించారు. మౌలిక వసతుల కల్పనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాలింతలు, చిన్నారుల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారులు స్పందించి అన్ని వసతులు కల్పించాలని కోరారు. కొల్లా శంకర్ తదితరులు ఉన్నారు.


రాజీవ్‌గాంధీ నగర్‌లో నీటి నిల్వలను పరిశీలిస్తున్న ఎంటమాలజీ అధికారులు

దోమల నియంత్రణపై అవగాహన

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌లో దోమల నివారణలో భాగంగా కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేశారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై, దోమకాటు వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ తేజశ్రీ, ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు, ఏఎల్‌ఓ బృందాలు పాల్గొన్నారు.

జాగృతి జనం బాట పోస్టర్ ఆవిష్కరణ

దుండిగల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లో ఈ నెల 5న నిర్వహించనున్న జనం బాట పోస్టర్‌ను షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్‌లో కుత్బుల్లాపూర్ జాగృతి నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రజాసమస్యలు తెలుసుకొని పోరాటం చేసేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనం బాట నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలతో మమేకమై సమస్యలపై పోరాటం చేసేందుకు రానున్నట్టు తెలిపారు. ఈ నెల 5న నిర్వహించే కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సచిన్ సావంత్‌ను కలిసిన బండి

ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌ను బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని బలోపేతం చేయడంపై చర్చించారు.



- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి)

డివిజన్లు డబుల్!

కూకట్‌పల్లి జోన్‌లో 22 కొత్త వార్డులు

- గ్రేటర్ విస్తరణతో 44కు చేరనున్న సంఖ్య
- కొత్త డివిజన్ పేరు, సరిహద్దుల కోసం జనం ఆసక్తి
- త్వరలో అధికారిక ప్రకటన చేయనున్న అధికారులు


జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నగర శివారులో ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కూకట్‌పల్లి జోన్‌లో పరిధిలో కూకట్‌పల్లి-6, మూసాపేట్-5, కుత్బుల్లాపూర్-4, గాజుల రామారం-4, అల్వాల్-3 చొప్పున 22 వార్డులు ఉండగా, వీటి సంఖ్య 44కు చేరనుంది. ఓటర్లు, జనాభా ప్రాతిపదికన కాకుండా భవిష్యత్తులో రానున్న నివాసాలు, జనసాంద్రత పెరిగే అవకాశాలు, ఖాళీ ప్రదేశాలను దృష్టిలో పెట్టుకొని ఒక్కో డివిజన్‌ను రెండుగా విభజించి పేర్లతో కూడిన లిస్టును స్థానిక అధికారులు జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయానికి పంపించారు. దీంతో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో కొత్తగా మరికొందరికి కార్పొరేటర్లుగా అవకాశం రానుంది.

సరిహద్దు వివాదాలకు చెక్..

గ్రేటర్ హైదరాబాద్‌లో నియోజకవర్గాలు, సర్కిళ్లు, వార్డుల సరిహద్దుల పంచాయతీలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నారు. ప్రస్తుతం కూకట్‌పల్లి సర్కిల్‌లో హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్ డివిజన్లు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉండగా.. కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్లు కూకట్‌పల్లి నియోజకర్గంలో ఉన్నాయి. దీని వల్ల సంబంధిత సర్కిల్ అధికారులు ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలకు సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి. ఇలాంటి చోట పనిచేయడానికి అధికారులు అయిష్టంగా ఉంటున్నారు. ఇక కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్ కొంత శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉంది. దీంతో అక్కడి కార్పొరేటర్ ఇద్దరు ఎమ్మెల్యేలకు అనుకూలంగా ఉండటం తప్పనిసరైంది. తాజాగా ఇక్కడి ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్‌ఎస్ నుంచి గెలిచినా ప్రస్తుతం ఆరెకపూడి గాంధీ కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఈ డివిజన్ అభివృద్ధిపై నీలినీడలు అలముకున్నాయి. ఇక బేగంపేట డివిజన్ సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలో ఉండగా.. కొంత మేర కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉంది. దీంతో అక్కడి అభివృద్ధి పనులకు అధికారులు, కార్పొరేటర్ ఇబ్బంది పడుతూనే కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి. ఇప్పుడు ఇటువంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిసింది. 2026 ఫిబ్రవరి 10వ తేదీతో ప్రస్తుత జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ల పదవీకాలం ముగియనుంది. ఆ తర్వాత వచ్చే కార్పొరేషన్ ఎన్నికలకు నియోజకవర్గాలు, వార్డులు, సర్కిళ్ల సమస్య లేకుండా అన్నీ ఒకే గొడుగు కింద ఉండేలా అధికారులు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. 2016 నుంచి పడుతున్న ఇబ్బందులకు అధికారులు చొరవ తీసుకొని భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా చూస్తున్నారని, ఇదే జరిగితే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని అందరూ భావిస్తున్నారు.

కొత్త వార్డుల పేర్లు ఇవే..

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో కూకట్‌పల్లి-ప్రశాంత్‌నగర్, హైదర్‌నగర్-భాగ్యనగర్ కాలనీ, ఆల్విన్‌కాలనీ-శంషీగూడ, వివేకానంద నగర్-కమలాప్రసన్న నగర్, బాలానగర్-దిల్‌కుష్‌నగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి-హస్మత్‌పేట్ దాదాపు ఖరారైనట్లే. ఇక మూసాపేట్ సర్కిల్‌లో కేపీహెచ్‌బీకాలనీ-వసంతనగర్, మూసాపేట్-మోతీనగర్, అల్లాపూర్-పర్వత్‌నగర్, బాలాజీనగర్-ఆంజనేయనగర్/ఖైత్లాపూర్, ఫతేనగర్-జింకలవాడ/భరత్‌నగర్ పేర్లతో గెజిట్ విడుదల చేయనున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు గడువు..

జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోన్‌లోని ఐదు సర్కిళ్ల పరిధిలో వార్డుల విభజన ప్రక్రియ దాదాపు ముగిసిందని అధికారులు చెబుతున్నారు. సరిహద్దులను నిర్ణయించి పేర్లు పెట్టడం సైతం పూర్తిచేశారు. గ్రేటర్ అంతా కలిపి నోటిఫికేషన్ ఇస్తారు. ఆ తర్వాత అభ్యంతరాలపై ప్రజాభిప్రాయం కోసం కొంత గడువు ఇచ్చి పూర్తి చేసే ఆలోచనలో అధికార యంత్రాంగం ఉంది. చిన్న చిన్న మార్పులు తప్ప పెద్దగా ఏమీ ఉండవని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి జీహెచ్‌ఎంసీకి చెల్లిస్తున్న పన్నులు, నివాసాలు, ఓటరు జాబితా చూసిన తర్వాతే వార్డులను విభజించి పేర్లు పెట్టినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కొత్త డివిజన్ల పేర్లు, సరిహద్దులు తెలుసుకునేందుకు రాజకీయ నాయకులతో పాటు సామాన్య ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.


శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్


శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పించిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి తదితరులు

శ్రీకాంతాచారికి ఘన నివాళి

కూకట్‌పల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం శ్రీకాంతాచారి ప్రాణత్యాగం చేశాడని ఓల్డ్‌బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. బుధవారం ఓల్డ్‌బోయినపల్లి హస్మత్‌పేట అంబేడ్కర్‌నగర్ కూడలిలో శ్రీకాంతాచారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో తన ప్రాణాలు త్యాగం చేశాడని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుడు కూతాడి రవికుమార్, శ్రీశైలంచారి, కృష్ణ, ఖదిర్‌బాయ్, జానీ, రాజు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి నివాళులర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమం కీలక దశలో ఉన్న సమయంలో ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తన ప్రాణాలను త్యాగం చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్యదర్శి మహమ్మద్, ఖాజా, సుధాకర్, రాంచందర్, ప్రభాకర్, దేవేందర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

కూకట్‌పల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహకాలు అందించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ డీఈవో, ఏఎమ్‌వో రవీంద్ర రాజు, తెలంగాణ స్పోర్ట్స్ డైరక్టర్ రెహమాన్, బీహెచ్‌ఈఎల్ స్పెషల్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ.. దివ్యాంగుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా చూడాలన్నారు. పాఠశాలలో దివ్యాంగులకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్‌ఈవో కిషన్, భవిత సెంటర్ కో-ఆర్డినేటర్ దేదీప్య, ఉపాధ్యాయుడు శర్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సత్కారం..

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డిప్యూటీ ఆఫీసర్ ఉమాదేవి, కూకట్‌పల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ బోగేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ డీఈవో విజయకుమారి

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

● కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి హిందువులకు వెంటనే క్షమాపణ చెప్పాలని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మూసాపేటలోని పీఆర్‌నగర్‌లో బీజేపీ నాయకులతో కలిసి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఐఎం నాయకులు మాట్లాడే రీతిలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడారన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం వెళ్లిన సమయంలో హిందూ దేవతల సాక్షిగా ఓట్లు అడిగారని, ఒట్టు కుడా పెట్టారని గుర్తుచేశారు. హిందువులను కించపరచడం అలవాటుగా మారిందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవిగౌడ్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్, హేమలత, మనోహర్, మల్లేశ్‌గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మూసాపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ మహేందర్

అభివృద్ధి పనులకు నిధులివ్వండి

మియాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన నాలాల విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను కోరారు. డివిజన్ పరిధిలోని సమస్యలు, చేపట్టాల్సిన పనుల గురించి కార్పొరేటర్ శ్రీకాంత్ బుధవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్ల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, విధి దీపాల ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.



జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలకం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు కాలనీల ప్రజలు సమస్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు నాగదీప్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహర్, కోశాధికారి జ్ఞానేశ్వర్, సలహాదారులు చంద్రగౌడ్, సురేందర్‌రెడ్డి ఉన్నారు.


ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన వెంకటేశ్వరనగర్ నూతన కార్యవర్గ సభ్యులు


అధికారులతో కలిసి ప్రశాంత్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో పర్యటించి ప్రతి చిన్న సమస్య గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకుని ఎక్కువ ఇబ్బందులు ఉన్న ప్రాంతంలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో శానిటేషన్, హార్టికల్చర్, స్ట్రీట్ లైట్, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 29, వంకాయ 28, బెండకాయ 52, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 50, కాకరకాయ 36, బీరకాయ 35, క్యాబేజీ 18, బీన్స్ 50, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 28, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 25, కీర 16, దోసకాయ 26, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 16-20, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 60, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

చందానగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లిలోని రాంకీ-1 గిలాక్సీయాలో ఉండే పంచుమర్తి సత్యనారాయణ(69) నవంబరు 30న ఉదయం లింగంపల్లి వెళ్లేందుకు సైకిల్‌పై బయలుదేరాడు. లింగంపల్లి ఫ్లైఓవర్ వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన సత్యనారాయణను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మలక్‌పేట్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫోన్ వాడుతున్నాడని విద్యార్థిపై దాడి

● కళాశాల ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కళాశాలలో ఫోన్ వినియోగిస్తున్న ఓ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ కర్రతో చితకబాదిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన తిరుపతి కుమారుడు (16) కేపీహెచ్‌బీకాలనీ సాయి నగర్‌లోని శ్రీ వశిష్ఠ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ హాస్టల్‌ను పరిశీలిస్తుండగా సదరు విద్యార్థి ఫోన్ వినియోగిస్తున్నాడు. హాస్టల్ రూమ్‌లోని వైర్లు కట్ చేసి ఫోన్‌కు ఛార్జింగ్ పెట్టడం, హాస్టల్‌లో ఫోన్ వినియోగిస్తుండటంతో ఆగ్రహించిన ప్రిన్సిపాల్ విద్యార్థిని కర్రతో వీపుపై కొట్టాడు. ప్రిన్సిపాల్ కొట్టిన విషయం విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు కళాశాల వద్దకు చేరుకొని ఉపాధ్యాయులు, సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు కళాశాల వద్దకు చేరుకొని వారికి నచ్చజెప్పారు. అనంతరం తల్లిదండ్రులు కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


బాలుడికి అయిన గాయాలు

తల్లిదండ్రులు మందలించారని బాలుడి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): చదువు కోమని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెంది బాలుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... రాజస్థాన్‌కు చెందిన ఓంప్రకాష్ బిష్ణోయి, కమలాదేవి దంపతులు కుత్బుల్లాపూర్ సర్కిల్ భాగ్యలక్ష్మి కాలనీలో నివాసముంటున్నారు. వీరి కుమారుడు రాజ్‌కుమార్ (14) గాంధీనగర్‌లోని ప్రణవ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. పరీక్షలు దగ్గర పడుతుండటంతో బాగా చదువుకోవాలని తల్లిదండ్రులు బుధవారం అతడిని మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన రాజ్‌కుమార్ బెడ్రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి మామ మనోహర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఓల్డ్‌గచ్చిబౌలి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఇందిరానగర్, ఓల్డ్ గచ్చిబౌలి, సెంట్రల్ మాల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. జేవీ కాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జేవీ కాలనీలో విద్యుత్ ఉండదన్నారు.



శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శ్రీకాంతాచారికి నివాళి

చందానగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి వర్ధంతిని బుధవారం హుడాకాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి హాజరై శ్రీకాంతా చారి చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగంతోనే రాష్ట్రం ఏర్పాటైందని ఆయన పేర్కొన్నారు.



ప్రశాంత్‌నగర్‌లో అధికారులతో కలిసి ప్రశాంత్‌నగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో పర్యటించి ప్రతి చిన్న సమస్య గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకుని ఎక్కువ ఇబ్బందులు ఉన్న ప్రాంతంలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో శానిటేషన్, హార్టికల్చర్, స్ట్రీట్ లైట్, జలమండలి అధికారులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ నగర్‌లో నీటి నిల్వలను పరిశీలిస్తున్న ఎంటమాలజీ అధికారులు

దోమల నియంత్రణపై అవగాహన

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌లో దోమల నివారణలో భాగంగా కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేశారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై, దోమకాటు వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ తేజశ్రీ, ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు, ఏఎల్ఓ బృందాలు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న ఉరిటి వెంకట్రావు

క్రీడాకారులకు అభినందన

చందానగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ స్టేడియంలో శిక్షణ పొందిన వాలీబాల్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలో విజయం సాధించారు. మహారాష్ట్రలో నిర్వహించిన 3ఎ సైడ్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ చాంపియన్‌షిప్-2025 పోటీల్లో పాల్గొన్న అనుసూయ, శృతి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా వారిని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉరిటి వెంకట్రావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కొండా విజయ్‌కుమార్ హౌస్ అరెస్టు

చందానగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండల టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. రాష్ట్ర టీయూడబ్ల్యూజే పిలుపుమేరకు బుధవారం మాసాబ్ ట్యాంక్‌లోని సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి హుడాకాలనీ నుంచి విజయ్‌కుమార్ బయలుదేరారు. దీంతో పోలీసులు ఆయన్ను అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. కొందరు యూనియన్ నాయకులు ధర్నాకు బయలుదేరి వెళ్లారు.

ఫోన్ వాడుతున్నాడని విద్యార్థిపై దాడి

- కళాశాల ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కళాశాలలో ఫోన్ వినియోగిస్తున్న ఓ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ కర్రతో చితకబాదిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన తిరుపతి కుమారుడు (16) కేపీహెచ్‌బీకాలనీ సాయినగర్ లోని శ్రీ వశిష్ఠ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ హాస్టల్‌ను పరిశీలిస్తుండగా సదరు విద్యార్థి ఫోన్ వినియోగిస్తున్నాడు. హాస్టల్ రూమ్‌లోని వైర్లు కట్ చేసి ఫోన్‌కు ఛార్జింగ్ పెట్టడం, హాస్టల్‌లో ఫోన్ వినియోగిస్తుండటంతో ఆగ్రహించిన ప్రిన్సిపాల్ విద్యార్థిని కర్రతో వీపుపై కొట్టాడు. ప్రిన్సిపాల్ కొట్టిన విషయం విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు కళాశాల వద్దకు చేరుకొని ఉపాధ్యాయులు, సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు కళాశాల వద్దకు చేరుకొని వారికి నచ్చజెప్పారు. అనంతరం తల్లిదండ్రులు కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విద్యార్థికి అయిన గాయాలు

పెద్ద చెరువులో గుర్రపు డెక్క

- మైదానాన్ని తలపిస్తున్న గంగారం పెద్ద చెరువు
- తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న పరిసర ప్రాంతాల ప్రజలు
- దోమలు విజృంభిస్తున్నాయంటూ ఆవేదన
- అధికారులు స్పందించి సుందరీకరించాలని విజ్ఞప్తి



గంగారం పెద్ద చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క

చందానగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గంగారం పెద్ద చెరువులో కుప్పలుతెప్పలుగా గుర్రపు డెక్క పేరుకుపోయింది. దీంతో పరిసరా ప్రాంత కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుందరీకరణ పేరుతో గత మూడు సంవత్సరాల క్రితం చెరువులో ఉన్న మురుగునీటిని బయటకి పంపించి కొంతమేర పనులు చేశారు. చెరువులోకి మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకున్నారు. అయితే వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు వరద నీటితో పాటు మురుగు నీరు చెరువులోకి చేరింది. దీంతో చెరువు అపరిశుభ్రంగా మారడంతో పాటు భారీగా గుర్రపు డెక్క పెరిగింది. ప్రస్తుతం మురుగునీరు చేరుతుండడంతో చెరువు పరిసర ప్రాంతాలు తీవ్ర దుర్గంధంగా మారాయి. ఈగలు, దోమలకు నిలయంగా మారాయి.

విజృంభిస్తున్న దోమలు..

ఈ చెరువు చుట్టూ కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్, గంగారం, శ్రీరాంనగర్, గ్రీన్‌హిల్స్, ఇక్రిశాట్ కాలనీ, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, హరిజనబస్తీ తదితర కాలనీలు ఉన్నాయి. సాయంత్రం వేళల్లో దోమలు విజృంభిస్తున్నాయని ఈ కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు అపరిశుభ్రంగా ఉండడంతో ఇళ్లలోకి విష కీటకాలు వస్తున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

దుర్వాసనతో ఇబ్బందులు

చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోయి అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు చేరడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. దోమల బెడద సైతం తీవ్రంగా ఉంది. వెంటనే గుర్రపు డెక్కను తొలగించి చెరువును సందరీకరించాలి.

- సుధాకర్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోయిన విషయం మా దృష్టికి వచ్చింది. అయితే కోర్టు ఆదేశాలతో సుందరీకరణ పనులు నిలిచిపోవడంతో గుర్రపు డెక్కను తొలగించలేకపోయాం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తా.

- చిన్న, ఏఈ ఎంటమాలజిస్ట్, చందానగర్ సర్కిల్-21

దివ్యాంగులు ఆర్థికంగా ఎదగాలి



దివ్యాంగులతో డీసీ ప్రశాంతి, ప్రాజెక్టు అధికారి నాగమల్లేశ్వరి

గచ్చిబౌలి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని వృద్ధిలోకి రావాలని శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి సూచించారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. వాటికి కావాల్సిన సహకారం జీహెచ్‌ఎంసీ అందిస్తుందని వివరించారు. దివ్యాంగులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పింఛన్ రానివారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి నాగమల్లేశ్వరి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు సత్కారం..

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డిప్యూటీ ఆఫీసర్ ఉమాదేవి, కూకట్‌పల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ బోగేశ్వర్లు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ నాగార్జున ఎన్‌క్లేవ్‌కు చెందిన భాగ్యమ్మ వైద్య చికిత్స కోసం మంజూరైన రూ.2.50లక్షల సీఎం సహాయనిధి పత్రాలను ఎమ్మెల్యే గాంధీ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరమని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రోడ్లపై పేరుకుపోతున్న డెబ్రిస్

గచ్చిబౌలి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పాపిరెడ్డికాలనీ నుంచి హఫీజ్‌పేట వెళ్లే రహదారి డెబ్రిస్‌మయంగా మారింది. కొత్తగా ఇళ్లను నిర్మించే వారు తమ పాత ఇళ్లను కూల్చి ఆ మట్టిని రోడ్డుపక్కన వేస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డెబ్రిస్ నివారణ కోసం అధికారులు, ఉపకమిషనర్ ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసినప్పటికీ వారు పట్టనట్లు వ్యవహరించడంతో సమస్య మరింత తీవ్రమవుతుంది. అధికారులు ఇప్పటికైనా అప్రమత్తమై రోడ్లపై డెబ్రిస్ వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పాపిరెడ్డికాలనీ నుంచి హఫీజ్‌పేట వెళ్లే దారిలో డెబ్రిస్ గుట్టలు

వట్టినాగులపల్లిలో అర్ధరాత్రి హైడ్రామా!

- భూమి సరిహద్దు విషయంలో చెలరేగిన వివాదం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

రాయదుర్గం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజుల క్రితం గచ్చిబౌలి పరిధిలోని వట్టినాగులపల్లిలో అర్ధరాత్రి హైడ్రామా చోటుచేసుకుంది. భూమి హద్దుల విషయంలో తలెత్తిన వివాదం దాడులకు దారితీసింది. తమ భూమిలో ప్రత్యర్థులు ప్రహరీ ఏర్పాటు చేశారని ఆగ్రహించిన మరో వర్గం అర్ధరాత్రి తన బలగంతో వెళ్లి ప్రహరీని కూల్చారు. అడ్డు వచ్చినవారిపై దాడికి పాల్పడ్డారు. దీనిపై ప్రత్యర్థులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి చేరుకొని సుమారు 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇరు వర్గాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసులు నమోదు చేసిన వివరాల ప్రకారం.. వట్టినాగులపల్లిలోని సర్వే నెంబర్ 245లో పల్లవిషాకు కొన్ని ఎకరాల భూమి ఉంది. దాన్ని ఆనుకొని సర్వే నంబర్ 259లో అవినాశకు కొన్ని ఎకరాల భూమి ఉంది. ఇరు వర్గాలవారు బంధువులే కావడం గమనార్హం. ఇరువర్గాలకు కలిపి సుమారు 20 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిసింది. ఈ భూములకు సంబంధించి వారికి సరిహద్దు వివాదం నడుస్తోంది. తమ భూమిని పల్లవిషా వర్గం వారు ఆక్రమించారని ఆరోపిస్తూ ప్రత్యర్థి వర్గం ఏడీ సర్వే నిర్వహించింది. సర్వేలో 3 ఎకరాల భూమి పల్లవిషా భూముల్లో కలిసిందని, హద్దు రాళ్లు తప్పుగా ఏర్పాటు చేశారని తేలింది. దాంతో అవినాశ వర్గం నవంబరు 30 అర్ధరాత్రి కొంతమంది వ్యక్తులతో వెళ్లి వారి భూమిలో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లు, ప్రహరీలను ధ్వంసం చేశారు.

ప్రహరీ ధ్వంసంతో వివాదం..

విషయం తెలుసుకున్న పల్లవిషా అర్ధరాత్రి 11గంటలకు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఫిర్యాదురాలు ఆరోపిస్తున్న భూమిలో ఉన్న నిర్మాణాలను ధ్వంసం చేస్తున్న 15మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు విషయమై దర్యాప్తు జరపగా 259 సర్వే నెంబర్‌లో అవినాశకు చెందిన భూమిలో మెయిన్ రోడ్డు వైపు ఉన్న భూమిని ఓ నిర్మాణ సంస్థకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చినట్లు తేలింది. సంస్థకు ల్యాండ్ అప్పగించేందుకు ఏడీ సర్వే నిర్వహించగా పల్లవిషా భూమిలోకి హద్దులు వెళ్లాయి. పల్లవిషాకు సమాచారం ఇవ్వకుండా వారి స్థలంలో ఉన్న నిర్మాణాలు తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు అవినాశ వర్గం ప్రయత్నం చేసినట్లు విచారణలో తేలింది. ప్రస్తుతం ఇరువర్గాల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ట్రెస్‌పాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు స్పష్టత ఇచ్చే వరకు ఆ స్థలంలోకి ఎవరూ వెళ్లవద్దని రెండు వర్గాలను పోలీసులు హెచ్చరించారు.



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వివేకానందనగర్‌లో బీజేపీ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎస్.వంశీరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా ఉండి హిందూ దేవతలపై వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదని, ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీహరియాదవ్, నర్సింగరావు, శంకర్, నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ తహసీల్దార్ కార్యాలయం రోడ్డులోని ఆక్రమణలను బుధవారం ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో జానయ్య మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం కోసం ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.



ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

చందానగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లిలోని రాంకీ-1 గిలాక్సీయాలో ఉండే పంచుమర్తి సత్యనారాయణ(69) నవంబరు 30న ఉదయం లింగంపల్లి వెళ్లేందుకు సైకిల్‌పై బయలుదేరాడు. లింగంపల్లి పైవంతెన వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన సత్యనారాయణను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మలక్‌పేట్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులివ్వండి

మియాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన నాలాల విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను కోరారు. డివిజన్ పరిధిలోని సమస్యలు, చేపట్టాల్సిన పనుల గురించి కార్పొరేటర్ శ్రీకాంత్ బుధవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్ల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, విధి దీపాల ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.



జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

- ఖాజాగూడ చౌరస్తాలో అండర్‌పాస్, పైవంతెన నిర్మాణానికి చర్యలు
- త్వరలో పనులు ప్రారంభం

రాయదుర్గం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, మాదాపూర్, రాయదుర్గం ప్రాంతాలకు రాకపోకలకు సాగించేందుకు కీలక కూడలి ఖాజాగూడ చౌరస్తా. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు నిత్యం ట్రాఫిక్ రద్దీతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నారు. ఇందులో భాగంగా అండర్‌పాస్, పైవంతెన నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఈ నిర్మాణాల కోసం ఇప్పటికే నేల పటిష్ఠత పరీక్షలు చేపడుతున్నారు. పటిష్ఠత పరీక్షలు పూర్తయిన వెంటనే జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టుల విభాగం పనులకు శ్రీకారం చుట్టనుంది.

ఈ మార్గాల్లో ట్రాఫిక్ రద్దీ..

మెహిదీపట్నం వైపు నుంచి వచ్చే వాహనాలు, ఖాజాగూడ చౌరస్తా మీదుగా మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాలకు వెళ్తుంటాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో కూడలిలో భారీగా ట్రాఫిక్ స్తంభిస్తుంది. ఐటీ ఉద్యోగులకు మంగళ, బుధ, గురు వారాల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. ఉదయం వేళ చౌరస్తా నుంచి షేక్‌పేట పైవంతెన వరకు దాదాపు కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. మరోవైపు నానక్‌రాంగూడ వైపు నుంచి వచ్చే వాహనాలు సైతం మధురానగర్ వైపు బారులు తీరుతున్నాయి. సమస్య పరిష్కారానికి పలు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో అండర్‌పాస్, పై వంతెన నిర్మించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.



ఖాజాగూడ చౌరస్తా జరుగుతున్న భూ పటిష్ఠత పరీక్షలు

రెండేళ్లలో పూర్తి..

నానక్‌రాంగూడ నుంచి ఖాజాగూడ చౌరస్తా మీదుగా షేక్‌పేట పై వంతెన వైపు వచ్చేలా 900మీటర్ల పొడవు, 12మీటర్ల వెడల్పు, మూడు వరుసల్లో పై వంతెన నిర్మించనున్నారు. మెహిదీపట్నం, రాయదుర్గం వైపు నుంచి వచ్చే వాహనాలు గచ్చిబౌలి, మాదాపూర్ వైపు వెళ్లేలా అండర్‌పాస్ అందుబాటులోకి రానుంది. దాదాపు 500మీటర్ల పొడవు, 14మీటర్ల వెడల్పు, మూడు వరుసల అండర్‌పాస్ ఉంటుంది. మరో నెల రోజుల్లో పనులు ప్రారంభించి రెండు సంవత్సరాల్లో పూర్తిచేయనున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 29, వంకాయ 28, బెండకాయ 52, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 50, కాకరకాయ 36, బీరకాయ 35, క్యాబేజీ 18, బీన్స్ 50, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 28, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 25, కీర 16, దోసకాయ 26, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 16-20, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింత పండు 180, పండు మిర్చి 80, ఉసిరి 60, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన వెంకటేశ్వరనగర్ నూతన కార్యవర్గ సభ్యులు

కాలనీల అభివృద్ధికి సంక్షేమ సంఘాలు కీలకం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు కాలనీల ప్రజలు సమస్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు నాగదీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహర్, కోశాధికారి జ్ఞానేశ్వర్, సలహాదారులు చంద్ర గౌడ్, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

కనుల పండువగా అయ్యప్ప పడిపూజ



జీడిమెట్ల డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో సతీష్ స్వామి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప పడిపూజ కనులపండువగా సాగింది. పూజకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి హాజరై స్వామిని దర్శించుకున్నారు. కాలనీలో ఎక్కడ చూసినా అయ్యప్ప భక్తి పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. -పేట్‌బషీరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి)



నిజాంపేటలో ఆందోళన చేస్తున్న బీజేపీ నేతలు

సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఆందోళన

● క్షమాపణ చెప్పాలని డిమాండ్

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : హిందూ దేవుళ్ల నుద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి, సుభాష్‌నగర్, జీడిమెట్ల డివిజన్లలో బీజేపీ నేతలు ఆందోళన చేపట్టారు. నిజాంపేట బీజేపీ అధ్యక్షుడు భిక్షపతియాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేటలో బుధవారం ధర్నా నిర్వహించారు. కొంపల్లి మున్సిపాలిటీ బీజేపీ పట్టణ అధ్యక్షుడు సతీష్‌సాగర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. జీడిమెట్ల డివిజన్‌లోని గాంధీబొమ్మ విగ్రహం సమీపంలో బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు బి.రాజు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు నిరసన చేపట్టారు. సుభాష్‌నగర్ అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బస్సు డిపో వద్ద సీఎం దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. నిరసన కార్యక్రమాన్ని నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, సీఎం హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలు మజ్లిస్ పార్టీ మద్దతు కోసమేనని, హిందూ దేవుళ్లను కించపరిస్తే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ డీఈవో విజయకుమారి

కూకట్‌పల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహకాలు అందించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ డీఈవో, ఏఎమ్‌వో రవీంద్రరాజు, తెలంగాణ స్పోర్ట్స్ డైరక్టర్ రెహమాన్, బీహెచ్ఈఎల్ స్పెషల్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ.. దివ్యాంగుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా చూడాలన్నారు. పాఠశాలలో దివ్యాంగులకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్ఈవో కిషన్, భవిత సెంటర్ కో-ఆర్డినేటర్ దేదీప్య, ఉపాధ్యాయుడు శర్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సత్కారం..

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డిప్యూటీ ఆఫీసర్ ఉమాదేవి, కూకట్‌పల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ బోగేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

చందానగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లిలోని రాంకీ-1 గిలాక్సీయాలో ఉండే పంచుమర్తి సత్యనారాయణ(69) నవంబరు 30న ఉదయం లింగంపల్లి వెళ్లేందుకు సైకిల్‌పై బయలుదేరాడు. లింగంపల్లి ఫ్లైఓవర్ వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన సత్యనారాయణను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మలక్‌పేట్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యాచకురాలి మృతి


పేట్‌బషీరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): యాచకురాలు మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలికి లక్ష్మి (50) ఉపాధి నిమిత్తం 20 ఏళ్ల క్రితం నగరానికి వలస వచ్చింది. నగర శివారు గుండ్లపోచంపల్లి మున్సిపల్‌లోని శ్మశాన వాటిక పక్కన ఖాళీ స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని ఉంటూ, భిక్షాటన చేస్తోంది. మంగళవారం రాత్రి నిద్రపోయిన లక్ష్మి బుధవారం తెల్లవారుజామున మృతి చెంది ఉండగా. గమనించిన స్థానికులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అనారోగ్యంతో చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజకీయ నాయకుల్లో విలీనం దిగులు!

● 'గ్రేటర్'లోకి నిజాంపేట కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు

● డివిజన్ల ఏర్పాటుతో తగ్గిపోనున్న పదవులు

● ప్రశ్నార్థకంగా మారనున్న నాయకుల భవిష్యత్



నిజాంపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న ఒక కార్పొరేషన్, రెండు మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో అందుకు సంబంధించిన పనులను అధికారులు చక్కబెడుతున్నారు. విలీనం పనులు వేగవంతమైన నేపథ్యంలో రాజకీయ నాయకుల్లో కలవరం మొదలైంది. ఇంత కాలం ఏదో ఒక పార్టీని నమ్ముకుని ఉంటూ గ్రామ పంచాయతీలో వార్డు సభ్యుడిగా, మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా, కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా ఒక వెలుగు వెలిగిన రాజకీయ నాయకులు ఇప్పుడు తమ ప్రాంతాలు గ్రేటర్‌లో విలీనం నేపథ్యంలో అయోమయంలో పడిపోయారు.

● నిజాంపేట కార్పొరేషన్‌లో 33 డివిజన్లు ఉండగా, ఒక్కో డివిజన్‌లో 3 వేల ఓటర్లతో కార్పొరేటర్‌గా గెలుపొందారు. అలాంటిది మొత్తం 33 డివిజన్లను కలిపి కేవలం నాలుగు డివిజన్లుగా చేస్తుండటంతో అన్ని రాజకీయ పార్టీల నాయకుల్లో అలజడి మొదలైంది. ఇంత కాలం పార్టీలను నమ్ముకుని ప్రజల్లో తిరుగుతూ అధికారులు, కార్యాలయాల్లో పెత్తనం చెలాయిస్తున్న నాయకులకు ఈ విలీన ప్రక్రియతో ఎటూ పాలుపోని పరిస్థితి నెలకొంది.

● దుండిగల్ మున్సిపాలిటీలో 28 వార్డులుండగా, రెండు డివిజన్లు, కొంపల్లి మున్సిపాలిటీలో 18 వార్డులుండగా ఒక్కటే డివిజన్ ఏర్పడే అవకాశముంది. దీంతో ఇప్పటి వరకు రాజకీయాల్లో ఎదుగుతూ భవిష్యత్ లో కౌన్సిలర్‌గా పోటీ చేయాలనుకున్న అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.

● ప్రభుత్వం అసలు ఏ నిర్ణయం తీసుకుంటుంది. ఒక్క మున్సిపాలిటీని ఎన్ని డివిజన్లు చేస్తారనేది పూర్తిగా అధికారులను సంప్రదించినా పెద్దగా సమాచారం లభించడం లేదు. విలీనం వల్ల ప్రస్తుతం ఉన్న పదవుల్లో మూడో వంతు తగ్గిపోవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేతల్లో రాజకీయ గుబులు పట్టుకుంది. ఇలా ఉండగా, ఈ పదవులకు తోడు గతేడాది వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారంలోనూ బిజీగా ఉన్న నాయకులు.. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించడం, రాజకీయ భవిష్యత్ కనుమరుగు అవుతుండటంతో ఆందోళన చెందుతున్నారు.

తక్కువ బడ్జెట్‌తో అభివృద్ధి సాధ్యమా?

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట కార్పొరేషన్ సంవత్సర ఆదాయం రూ.70 కోట్లు, దుండిగల్ మున్సిపాలిటీ ఆదాయం రూ.33 కోట్లు కాగా, కొంపల్లి ఆదాయం రూ. 25 కోట్లు. ఇప్పటి వరకు ఈ తక్కువ బడ్జెట్‌తో నెట్టుకొస్తున్న ఈ శివారు మున్సిపాలిటీల్లో జీహెచ్ఎంసీలో విలీనం తర్వాత అభివృద్ధి సాధ్యమవుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

ఫోన్ వాడుతున్నాడని విద్యార్థిపై దాడి

● కళాశాల ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు

హైదర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కళాశాలలో ఫోన్ వినియోగిస్తున్న ఓ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ కర్రతో చితకబాదిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన తిరుపతి కుమారుడు (16) కేపీహెచ్‌బీకాలనీ సాయినగర్‌లోని శ్రీ వశిష్ఠ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ హాస్టల్‌ను పరిశీలిస్తుండగా సదరు విద్యార్థి ఫోన్ వినియోగిస్తున్నాడు. హాస్టల్ రూమ్‌లోని వైర్లు కట్ చేసి ఫోన్‌కు ఛార్జింగ్ పెట్టడం, హాస్టల్‌లో ఫోన్ వినియోగిస్తుండటంతో ఆగ్రహించిన ప్రిన్సిపాల్ విద్యార్థిని కర్రతో వీపుపై కొట్టాడు. ప్రిన్సిపాల్ కొట్టిన విషయం విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు కళాశాల వద్దకు చేరుకొని ఉపాధ్యాయులు, సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు.

సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు కళాశాల వద్దకు చేరుకొని వారికి నచ్చజెప్పారు. అనంతరం తల్లిదండ్రులు కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దూలపల్లిలో జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణం

● ఇన్‌చార్జి పాలనే కారణమంటున్న ప్రజలు

● సిబ్బందిపై దాడి చేసినా పట్టించుకోని ఉన్నతాధికారులు

● కూల్చివేతలకు వెళ్లేందుకు జంకుతున్న సిబ్బంది



అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో విచ్చలవిడిగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటిని నియంతించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో దూలపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వెనకాల అక్రమ షెడ్లు రోజు రోజుకూ వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు షెడ్లపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అధికారుల తీరుపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● కొంపల్లి, దూలపల్లి గ్రామాలను కలిపి కొంపల్లి మున్సిపాలిటీగా ఆవిర్భవించినప్పటి నుంచీ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇన్‌చార్జి అధికారులే విధులు నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి రెగ్యులర్ అధికారులు కాకుండా ఇన్‌చార్జి అధికారుల పాలన కొనసాగడంతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ల నిర్మాణంతో మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోంది. మున్సిపాలిటీకి రావాల్సిన రెవెన్యూ కూడా తగ్గుతుందని పలువురు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఈ అక్రమ షెడ్లపై ఎందుకు పట్టించుకోవడంలేదని, ఒకవేళ అధికారులు పట్టించుకున్నా... అధికార పార్టీ పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

● ఇటీవల ఆ ప్రాంతంలో అక్రమ దుకాణ సముదాయాన్ని కూల్చివేసేందుకువెళ్లిన టౌన్ ప్లానింగ్ అధికారులతో కొందరు దురుసుగా ప్రవర్తించి ప్లెక్సియినర్ అద్దాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సిబ్బందిపై దాడులు చేస్తున్నా మున్సిపల్ కమిషనర్ దీనిపై విచారణకు ఆదేశించకపోవడం, సిబ్బందిపై దాడిని ఖండించకపోవడంతో తాము ఏం చేసినా చెల్లుతుందనే రీతిలో రౌడీ మూకలు చెలరేగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు తమకు అండగా రావడం లేదనే ఉద్దేశంతో కిందిస్థాయి సిబ్బంది అక్రమ నిర్మాణాలు కూల్చి వేసేందుకు వెళ్లేందుకు భయపడుతుఉన్నారు. గతంలో దూలపల్లిలో తమ అక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఇద్దరు ఉద్యోగులను తమ పలుకుబడితో ఉద్యోగంలోంచి తీసి వేయించడమే కాకుండా పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా కేసులు నమోదు చేయించి వారి కుటుంబాలను రోడ్డున పడేలా చేశారు. ఇదంతా ఓ మాజీ ప్రజాప్రతినిధి అండదండతోనే జరుగుతోందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు, షెడ్లపై చర్యలు తీసుకోవాలని స్థానికు కోరుతున్నారు.

నోటీసులిస్తున్నాం..

అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్న వారికి నోటీసులు అందజేస్తున్నాం. సిబ్బంది విధులకు ఎవరైనా ఆటంకం కలిగించినా, దురుసుగా ప్రవర్తించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

- మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి



వికలాంగులకు వీల్‌చైర్లు, చేతి కర్రలు పంపిణీ చేస్తున్న ఉప కమిషనర్లు, తదితరులు

జంట సర్కిళ్లలో దివ్యాంగుల దినోత్సవం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక రంగాల్లో రాణిస్తున్న దివ్యాంగులను సత్కరించారు. అర్హులైన వారికి వీల్‌చైర్లు, చేతి కర్రలతో పాటు ప్రోత్సాహక పత్రాలను అందజేశారు. సామాజిక సేవ చేస్తున్న వారిని ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మహాధర్నాకు తరలివెళ్లిన జర్నలిస్టులు

మాసబ్ ట్యాంక్‌లోని సమాచార శాఖ కార్యాలయం వద్ద టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల మహాధర్నాకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూనియన్ అధ్యక్షుడు గోలిపల్లి దయాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో తరలివెళ్తున్న కుత్బుల్లాపూర్ జర్నలిస్టులు.

-కుత్బుల్లాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి)



పోస్టరును ఆవిష్కరిస్తున్న జాగృతి నాయకులు

జాగృతి జనం బాట పోస్టర్ ఆవిష్కరణ

దుండిగల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్‌లో ఈ నెల 5న నిర్వహించనున్న జనం బాట పోస్టర్‌ను షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్‌లో కుత్బుల్లాపూర్ జాగృతి నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రజాసమస్యలు తెలుసుకొని పోరాటం చేసేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనం బాట నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలతో మమేకమై సమస్యలపై పోరాటం చేసేందుకు రానున్నట్టు తెలిపారు. ఈ నెల 5న నిర్వహించే కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

చదువుకోమని తల్లిదండ్రులు మందలించారని బాలుడి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): చదువు కోమని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెంది బాలుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... రాజస్థాన్‌కు చెందిన ఓంప్రకాష్ బిష్ణోయి, కమలాదేవి దంపతులు కుత్బుల్లాపూర్ సర్కిల్ భాగ్యలక్ష్మి కాలనీలో నివాసముంటున్నారు. వీరి కుమారుడు రాజ్‌కుమార్ (14) గాంధీనగర్‌లోని ప్రణవ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. పరీక్షలు దగ్గర పడుతుండటంతో బాగా చదువుకోవాలని తల్లిదండ్రులు బుధవారం అతడిని మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన రాజ్‌కుమార్ బెడ్రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి మామ మనోహర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఆరోగ్య కేంద్రంలో వసతులు కల్పించాలి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను జనసేన పార్టీ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ బుధవారం నాయకులతో కలిసి సందర్శించారు. మౌలిక వసతుల కల్పనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాలింతలు, చిన్నారుల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారులు స్పందించి అన్ని వసతులు కల్పించాలని కోరారు. కొల్లా శంకర్ తదితరులు ఉన్నారు.

ఇక్కడ చదువుకొనేదెట్లా?

● పెచ్చులూడుతున్న పైకప్పు.. పగుళ్లు తీసిన గోడలు

● బిక్కు బిక్కుమంటూ తరగతి గదుల్లో కూర్చుంటున్న చిన్నారులు

● ఇదీ వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ పాఠశాల దుస్థితి



వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ పాఠశాల



పెచ్చులూడుతున్న పైకప్పు కిందే పాఠాలు వింటున్న చిన్నారులు



రంగులు వెలిసిపోయి అధ్వానంగా కన్పిస్తున్న గోడలు



పగుళ్లు తీసిన గోడ

కుత్బుల్లాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యనందించి ఉన్నతులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పాలకులు చెప్తున్న మాటలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ప్రభుత్వ పాఠశాలలున్నా.. అక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడం, భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితిలో అక్కడే పిల్లలకు అధ్యాపకులు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితే ఇందుకు నిదర్శనం. ఈ పాఠశాల భవనాన్ని 30 ఏళ్ల క్రితం నిర్మించారు. ఇక్కడ ఒకటి నుంచి ఐదు వరకు తరగతులు నిర్వహిస్తుండగా, 80 మంది చదువుకుంటున్నారు. పాఠశాల భవనం పురాతనమైంది కావడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఇరుగు పొరుగు వారికి చెందిన భవన నిర్మాణ సామగ్రిని, వ్యర్థాలను ఇక్కడే డంపింగ్ చేస్తున్నారు. పాఠశాల పైకప్పు పెచ్చులూడుతుండటంతో ఎప్పుడు కూలి తమపై పడుతుందోనని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాల చుట్టూ వ్యర్థాలే..

ఇలా ఉండగా, వాజ్‌పేయినగర్ ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతిలో 12 మంది, 2వ తరగతిలో 14 మది, 3వ తరగతిలో 18 మంది, 4వ తరగతిలో 20 మంది, 5వ తరగతిలో 19 మంది.. మొత్తం 80 మంది చదువుకుంటుండగా ఇద్దరు ఉపాధ్యాయులే బోధిస్తున్నారు. 60 మందికి పైగా విద్యార్థులుంటే ముగ్గురు టీచర్లు ఉండాలి. అయితే, ఇక్కడ ఇద్దరే ఉన్నారు. అత్యవసరమై ఎవరైనా ఒకరు సెలవులో ఉంటే ఒక్కరే ఐదు తరగతులకు బోధించాలి. అదే విధంగా ఐదు తరగతులకు మూడు గదుల్లోనే చదువు చెప్తున్నారు. అందరికీ సరిపోయేలా బెంచీ లేక కిందనే పాఠాలు చెబుతున్నారు. ఈ పాఠశాల చుట్టూ స్థానికులు వ్యర్థాలను వేస్తున్నారు. కొందరు గేటు ముందే వాహనాలను నిలిపి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎందుకు అధ్యాపకులను పెట్టకూడదని అడిగితే మాకే చెబుతారా..? అంటూ బెదిరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ప్రహరీ కూడా పగుళ్లు పట్టి కూలిపోయే అవకాశముంది.

రంగులు, కరెంట్ కోసమని లక్షలు కాజేసిన కాంట్రాక్టర్..

వాజ్‌పేయినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనంలో విద్యుత్ ఏర్పాట్లు, రంగులు వేసేందుకు ఏడాది క్రితమే ప్రభుత్వం రూ.4.90 లక్షలను మంజూరు చేసింది. అయితే పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ కేవలం కరెంట్ పనులు మాత్రమే చేయించాడని, రంగులు వేయకుండా పూర్తి బిల్లులను పొందినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కమీషన్లు తీసుకుని కాంట్రాక్టర్‌ను అడుగుకూడా వదిలేస్తున్నారని అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.